






మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


# పాలమూరు..బాధ్యత నాది

- విద్యా, వైద్యం, ఉపాధి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- రాష్ట్రంలో కేడీ, దేశంలో మోడీ పదేండ్లు పాలమూరుకు అన్యాయం
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి నేతృత్వంలో ప్రత్యేక కార్యాచరణ
- ఎంపీగా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలి : సీఎం రేవంత్‌రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో పాలమూరు ప్రజాదీవెన సభ పాల్గొన్న మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి, జూపల్లి, ఎమ్మెల్యేలు
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులు

**మహబూబ్‌నగర్‌బ్యూరో,మార్చి6, ప్రభాతవార్తః** పాలమూరు పచ్చబడాలని, విద్యా, వైద్యం, ఉపాధి, ప్రాజెక్టుల కోసం ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటు చేస్తామని, పాలమూరు బాధ్యత తనదని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో డీసీసీ అధ్యక్షుడు జిమధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపుగా ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజా దీవెన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.పదవులు కాదు.. కార్యకర్తలే శాశ్వతం అన్నారు.హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బూర్గులరామకృష్ణరావును చేసింది కాంగ్రెస్ పార్టీ అని, నేడు పాలమూరు ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యే తనకు అవకాశం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అని చెప్పారు. తనకు లక్షల కోట్లు లేవని, తాతలు ముత్తాతల రాజకీయ వారసత్వం కూడా లేదన్నారు. 2006లో మిడ్జిల్‌మండలం నుంచి స్వతంత్ర అభ్యర్థి జెడ్పీటీసీగా నిలబడితే గెలిపించారని గుర్తు చేశారు. కొడంగల్ బిడ్డలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా గెలిచానంటే అది పాలమూరు బిడ్డల ఆశీర్వాదమే అన్నారు. మోడీ అయినా కేడీ అయినా తాను కొట్లాడానికి సిద్ధమన్నారు. మోడీ ఎదురుగానే తాను మొన్న జరిగిన సభలో రాష్ట్రానికి కావాల్సిన అన్ని రకాల అభివృద్ధి పనులను అడిగిని విషయాన్ని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా, మెట్రో రైలు పూర్తి చేయాలని, కోరినట్లు చెప్పారు.మోడీకి రేవంత్‌రెడ్డి ఏం వినతి పత్రం అందించారని కొంత మంది సన్నాసులు మాట్లాడుతున్నారని కానీ దేశ ప్రధానిగా మోడీ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తన బాధ్యత నిర్వర్తించానని స్పష్టం చేశారు. మోడీ తెలంగాణ అభివృద్ధికి సహకరించకుండా తాను దేశం మొత్తం తిరిగి కొట్లాడుతానని తేల్చి చెప్పారు. బీఆర్‌ఎస్ అంటే బిల్లా రంగా సమితి అనిపేర్కొన్నారు. హరీశ్, కేటీఆర్‌ను చూస్తే అట్లే ఉందన్నారు.కేసీఆర్ కుటుంబం పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని ఆరోపించారు. పదవి పోతే వాళ్లకు ఏం చేయాలో అర్థం కావట్లేదని అందుకే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతు న్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో కేడీ,కేంద్రంలో మోడీ పదేండ్లు అధికారంలో ఉన్నారని, పాలమూరు-రంగారెడ్డి



ప్రజా దీవెన సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇచ్చారా అని ప్రశ్నించారు.ఒక్క కొత్త ప్రాజెక్టు ప్రారంభించలేదని, పీయూ కు నిధులు ఇచ్చారా, యువతకు కొలువులు,ఫీజు రీయిం బర్స్ మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డలు గెలిపిస్తే ఎంపీగా గెలిపిస్తే జిల్లాకు అన్యాయం చేశాడు తప్పా ఆదుకోలేదని దుయ్యబట్టారు. ఆర్డీఎస్ నీళ్ల కోసం ధర్నా చేశానని చెబుతున్న కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు.దేశంలోనే ఆదర్శంగా ఉంచే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. మహబూబ్‌నగర్ ఎమ్మె ల్సీగా మన్నె జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.పెండింగ్ బిల్లులను విడుదల చేయించే బాధ్యత తాను తాసుకుంటా నని సర్పం చులకు భరోసానిచ్చారు. రోజా పెట్టిన రాగి సంకటి, చేపల పులుసు తిని కృష్ణాజలాలు తరలిస్తుంటే పట్టించుకోని అసమర్థుడు కేసీఆర్ అని ఫైర్ అయ్యారు. నేను కేసీఆర్‌ను కాదని, రేవంత్‌రెడ్డి అని..హోష్‌లో ఉండేవాన్ని జోష్‌తో పని చేస్తామన్నారు.ఇవాలా తనకొడుకును సీఎం చేద్దామనుకుంటూ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి కావడం వల్ల అసూయచ ద్వేషం పెరిగిందన్నారు.అసెంబ్లీకి రావడానికి చేతకాదు కానీ నల్గొండ సభకు కేసీఆర్ ఎలా వెళ్తాడని ప్రశ్నించారు. ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి తారీఖునే జీతాలు అందజేశామని, రైతు భరోసా పథకం అమలు చేశామన్నారు. మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులకు భరోసానిచ్చామన్నారు.11062డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి దేశంలో అతి తక్కువ సమయంలో ఉత్తమ ముఖ్యమంత్రిగా కీర్తిగడించిన రేవంత్‌రెడ్డికి, పదేండ్లలో రాష్ట్రంలోని బీఆర్‌ఎస్, కేంద్రంలోని బీజేపీ వల్ల పాలమూరుకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. కేసీఆర్‌ను పాలమూరు ఎంపీగా గెలిపించి రాజకీయంగా పునర్జన్మనిస్తే పాలమూరును పట్టించుకోలేదన్నారు.గత అన్యాయానికి తుడిచి పాలమూరుకు న్యాయం చేయాలనేలక్ష్యంతో యాత్ర చేపట్టినట్లు తెలిపారు.పాలమూరుబిడ్డను సోనియమ్మ టీపీసీసీ అధ్యక్షుడిగా చేస్తే రేవంత్‌రెడ్డి మాట నిలబెడుతూ 14అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాలు గెలిపించినట్లు చెప్పారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో మహబూబ్ నగర్,నాగర్‌కర్నూల్‌స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తదనంతరం ఉమ్మడి పాలమూరు అద్భుతంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా పథకాల వల్లే నేడు పాలమూరులోని పొలాలు నీరందుతుందన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఒక్క ఎకరాకు అదనంగా ఆయకట్టు ఇవ్వలేదన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేపడితే ఎస్టిమేషన్‌పెంచి గతపాలకులు 80శాతం నిధులు మెక్కారు తప్పా 30శాతం పనులు కూడా పూర్తి చేయలేదని, ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. మక్తల్ నియోజకవర్గంలోని సంగంబండ వద్ద ఉన్న పెద్ద బండ వల్ల సుమారు 10 గ్రామాలకు నీళ్లు అందడం, 20వేల ఎకరాల ఆయకట్టుకు నీరందడం లేదని దానికి రూ.10కోట్లఖర్చుఅవుతుందని తెలిసిన వెంటనే స్పందించిన ఒక్క క్షణంలోనే నిధులు కేటాయించిన గొప్ప మనసున్న నేత మనముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. పాలమూరు దిశ, దశ మారబోతుందన్నారు.

● ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మూడు నెలల్లోనే మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. కేసీఆర్ ఎన్నో భ్రమలు కల్పించారని ఉన్నది లేనట్లుగా కనికట్టు చేసి పత్రికలకు ప్రకటనల ద్వారా అద్భుతం చేశారని చూయించుకునే ప్రయత్నం చేశారని, నేడు ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదన్నారు. ధనిక రాష్ట్రం నేడు అప్పుల కుప్పగా మార్చారన్నారు. దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి, ఇవ్వలేదని, పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేయాలంటే లక్ష కోట్లు కావాలన్నారు. ఇప్పటికీ ఖర్చు చేసింది 20వేల కోట్లేనని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని వంచించాడని, అవినీతి ఆకాశానికి తాకిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం పాతాళంలోకి వెళ్లిందన్నారు. గతంలో అది ప్రగతి భవన్ కాదని అది బానిస భవన్ అన్నారు. విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని చెప్పారు. బీజేపీ పదేండ్లలో పాలమూరుకు ఏం చేసిందో చెప్పాలన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు ఒక్కటే అన్నారు.

● రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు అంటే మానవత్వానికి మారుపేరు. కష్టపడే మనస్తత్వం ఉన్న ప్రజలు. కవులు, కళాకారులకు పుట్టినిల్లు. గత పాలన సీఎం కనీసం మంత్రులను కూడా కలిసే స్వేచ్ఛలేదని, రాజరిక పాలన అని, నేడు ప్రజా పాలనకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని చెప్పారు. పదవీ, అధికారం పోయాక కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ కాళ్లు పట్టుకుని పొత్తు పెట్టుకున్నాడని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒకటో తారీఖునే జీతాలు ఇచ్చారని,పింఛన్లు అందించారని గుర్తుచేశారు. 5నెలలు ఉంటది, ఆరు నెలలు ఉంటదని అంటున్నారని, కూలిపోయే కాళేశ్వరం కట్టి ప్రభుత్వ ఖజానాను దోచేశారని ప్రజలు బీఆర్‌ఎస్‌ను నమ్మేపరిస్థితి లేదన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు పరిహారం పెంచి ఇచ్చేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు.



● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి 70ఏండ్లలో బాధలు, కరువును చెబుతూ వలసలు చూయించి ఓట్ల జాతర చేసి గెలుపొందిన వారిని చూసిన ప్రజలు వారిని బండకేసి కొట్టి నేడు పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 12 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే కరువును పారదోలేందుకు నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రూ.3వేల కోట్లతో శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. విద్యలో వెనకబడ్డ మహబూబ్‌నగర్‌ను విద్యాహబ్‌గా నిలుపాలనే భారీ ప్రణాళికతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గత 10 పదేండ్లలో జరిగిన విధ్వంసం, అవినీతిని మనకు కండ్లకు కట్టినట్లు చూయించి వెలుగులు చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.రంగారెడ్డి,నల్గొండకు నీళ్లు అందించే దిశగా ప్రాజెక్టులు పూర్తి చేసేలా - మిగతా4లో..

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరిపించాలి..

**కేంద్రం సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధే జరగదు**
**మోడీని రేవంత్ బడేబాయ్ అనడం ఆహ్వానిస్తున్నాం**
**జడ్చర్లలో నారీ శక్తివంతం కార్యక్రమంలో డికె అరుణ**



సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**జడ్చర్ల,మార్చి 06 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎలాగైనా గెలవాలన్న కుట్రలతో కాంగ్రెస్ అడ్డగోలు ఆరోపణలు చేస్తోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. జడ్చర్లలో నిర్వహించిన నారీ శక్తివంతం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ అధికారిక పర్యటనపై రాజకీయాలు చేయడం సరి కాదని హితవు పలికారు. రేవంత్ సర్కార్ గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదని, జ్యుడిషియల్ విచారణ కేవలం కాలయాపన మాత్రమే గాని ఎలాంటి ఫలితం ఉండదు అన్నారు. సిబిఐ ఎంక్వైరీ చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేనిదే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడదని తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రధాని మోదీని సీఎం రేవంత్ ఆహ్వానించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీ నాకు పెద్దన్న అంటూ సంభోదిస్తుంటే కొందరు రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు చిత్తరంజన్‌దాస్, బాలత్రిపుర సుందరి, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## విషయ పరిజ్ఞానం ఎంతో అవసరం..

**నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త :** విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ గదిలో భారత ప్రభుత్వం యువజన సర్వీసుల క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ అందరిని ఆకట్టుకుంది.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఈ మాక్ పార్లమెంట్‌లో కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని పార్లమెంట్ హక్కులు, విధులు, బాధ్యతల గురించి చక్కగా వివరించారు.మాక్ పార్లమెంట్ సందర్భంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రపతిగా, ప్రధానిగా, కేంద్ర మంత్రులుగా, పార్లమెంట్ ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రభుత్వ, ప్రతిప క్ష హోదాలలో పలు అంశాలు, సమస్యలను చర్చించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాక్ పార్లమెర్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషియల్ వ్యవస్థల గురించి తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోబడతారని, వాళ్ళు అసెంబ్లీ, పార్లమెంట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయాలను పీఎం, సీఎం సంబంధిత అధికారులు అమలు చేస్తారని తెలిపారు. ఆయా నిర్ణయాలు నిబంధన ప్రకారం కొనసాగుతున్నాయా? లేదా? అని జుడిషియల్ వ్యవస్థ పరిశీలిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఏదైనా అంశంపై డిబేట్ చేయాలనుకుంటే ముందుగా ఆ అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఆ డిబేట్ చక్కగా కొనసాగే అవకాశం ఉంటుందని చెప్పారు. అనంతరం మాక్ పార్లమెంట్‌లో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను అభినందిస్తూ కలెక్టర్ వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రంగారెడ్డి, డివైఎస్ఓ వెంకటేష్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి కోటానాయక్, కళాశాల ఉపన్యాసకులు నారాయణగౌడ్, డా. షఫిక్ అహ్మద్, డా. సిహెచ్ శంకర్, శ్రీనివాసులు, కృష్ణయ్య, కేశవులు, ఎన్‌వైకె అధికారులు రాజేందర్, అనిల్‌గౌడ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు

## వనపర్తిని అభివృద్ధి చేసి చూపిస్తా..!

- తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని వనపర్తి నుండి ప్రారంభించాం ....
- సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మిగిలిపోయిన పనులన్నింటిని పూర్తి చేస్తా ....
- జిల్లా కేంద్రానికి అటవీశాఖ యూనివర్సిటి తీసుకుని వస్తాం ....
- పాలిటెక్నిక్ భవనాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా తయారుచేస్తాం .....
- నిజాం నుండి విముక్తి అయిన తెలంగాణలో తొలిముఖ్యమంత్రితో సీఎం రేవంత్ పోలిక ....
- పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క బిజెపితోనే కాంగ్రెస్‌కు పోటీ ...
- టికెట్ ఇచ్చిఉంటే ఎమ్మెల్యేగా గెలిచి మొదటి లిస్ట్‌లోనే మంత్రి అయ్యేవాడిని ....
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 06, ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీజెండాను భుజాలమీద మోస్తూ అహర్నిషలు పని చేస్తూ పాటుపడిన ప్రతి కార్యకర్త, నాయకులకు తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయిన ఇప్పుడే నిజమైన తెలంగాణ వచ్చిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డికి పదవి వచ్చిన సందర్భంగా మొదటి సారి వనపర్తికి వస్తున్న నేపథ్యంలో గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలోని గండి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి బుద్దారం , గోపాలపేట,తాడిపర్తి,వనపర్తిజిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి,జమ్మిచెట్టు,గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా, చందాపూర్‌రోడ్డు,రామలయం,జంగిడిపురం,కొత్త బస్టాండ్, రాజీవ్ చౌరస్తా, వివేకానంద చౌరస్తా, భగీరథ చౌరస్తా మీదుగా కొత్తకోట రోడ్డులో గల పద్మావతి ఫంక్షన్‌హాల్ వరకు నియోజకవర్గంలోని పలు మండలాల, గ్రామాల,పట్టణాల నుండి బైకుల ద్వారా ర్యాలిని నిర్వహించి పలుచౌరస్తాలో గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. అంతకుముందు ఆయా మండలాల, పట్టణ నాయకులు మాట్లాడారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో 41 ఎమ్మెల్యేలతో తెలంగాణ కావాలని వనపర్తిలో బహిరంగ సభను నిర్వహించి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.సీఎం రేవంత్‌రెడ్డి వనపర్తిలో విద్యను అభ్యసించారని వనపర్తిపట్ల అభిమానం ఉన్నందున నియోజకవర్గంలో మిగిలిపోయిన ప్రతి పనిని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఒప్పించి, మెప్పించి అవసరమైతే కొట్లాడి అయిన నిధులను తీసుకుని వచ్చి



జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

అభివృద్ధినిచేసి చూపిస్తానని తెలిపారు.విద్యాపర్తిగా పేరున్న వనపర్తిలో ఇప్పటికే పలు విద్యాసంస్థలు వచ్చాయని అందులో మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్య,నర్సింగ్‌కళాశాలలు గత ప్రభుత్వ హయాంలో వచ్చాయని వాటికి సంబంధించిన స్వంత భవనాల పనులను,అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి పనులను సైతం పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందిస్తామన్నారు. వనపర్తి తలమానికమైన పాలిటెక్నిక్ కళాశాల భవనం శిథిలావస్థకు వచ్చిందని పునరుద్దరించి పూర్వ వైభవాన్ని తీసుకుని రావడంతో పాటు భవిష్యత్తులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా మార్చడంతోపాటు వనాలపర్తిగా పేరున్న వనపర్తి నియోజకవర్గంలో అటవిభూములు దాదాపుగా 28వేల ఎకరాలు ఉండగా అందులో 7వేల ఎకరాలు వనపర్తి చుట్టూ ఉన్నాయని ఢిల్లి పెద్దలతో మాట్లాడి వనపర్తి నియోజకవర్గానికి అటవిశాఖ యూనివర్సిటిని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి సీఎం అవుతారని పలు సమావేశాల్లో చెప్పడం జరిగిందని, ఇంత సీనియారిటి ఉన్న మీరు కాకుండా వేరే పేరు ప్రస్తావించడం ఏంటని పలువురు వ్యగంగా మాట్లాడిన గొంతెత్తి చెప్పిన వ్యక్తిని నేనన్నారు. నిజాం పాలన నుండి విముక్తి అయిన హైదరాబాద్ రాష్ట్రం




సన్మాన సభ కార్యక్రమంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి



సన్మాన సభ కార్యక్రమానికి హాజరైన నాయకులు

భారతదేశంలో కలిసిన తరువాత1952లో మొదటిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు బిడ్డ బూర్గుల కృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారని ఆ తరువాత దాదాపు 67 సంవత్సరాల తరువాత ఉమ్మడి పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ కబంధ హస్తాల మధ్యలో ఉన్న తెలంగాణను విడిపించగలిగే వ్యక్తి రేవంత్‌రెడ్డి అని అందుకే బూర్గుల కృష్ణారావుతో పోల్చి బహిరంగ సమావేశాల్లో సీఎంగా రేవంత్‌రెడ్డి అవుతారని చెప్పడం జరిగిందని ఆయన వివరించారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రెండవ విడతలో అభ్యర్థిగా ప్రకటించి నామినేషన్ సమయానికి మేఘారెడ్డికి టికెట్ ఇచ్చినా ఎక్కడ కృంగి పోకుండా గెలుపు దిశగా పనిచేయడం జరిగిందని,అదే నాకు బి ఫారం ఇచ్చినట్లయితే గెలిచి మొదటి విడతలోనే మంత్రి అయ్యేవాడినని ఆయన తెలిపారు. టికెట్ క్యానల్స్ అయిన సమ యంలో ఎమ్మెల్సీ లేదా రాజ్య సభ ఇస్తామని చెప్పారని సీఎంగా రేవంత్ రెడ్డి అయిన తరువాత అతి ముఖ్యమైన పదవి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పదవి ఇవ్వడంతో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి అధ్యక్షులు చేయడం జరిగిందని ఆయన వివరించారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలన్నింటిని అమలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక్క బిజెపితోనే కాంగ్రెస్ పార్టికి ఫోటి ఉంటుందన్నారు. ఈ సన్మాన సభ కార్యక్రమంలో జాతీయ హెల్త్ కో ఆర్డినేటర్ ఆదిత్యా రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, మాజి పట్టణ అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజి జిల్లా అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్, మాజి మున్సిపల్ చైర్మన్ కృష్ణ, నాయకులు కోట్ల రవి, అక్తర్, సత్యారెడ్డి, సహదేవ్ యాదవ్, కదిరె రాములు, యండి బాబతో పాటు ఆయా మండలాల , గ్రామాల, పట్టణాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మోడీ ప్రభుత్వం...

**- మరోసారి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్న దేశ ప్రజలు**

**వెల్దండ, మార్చి 06 ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి అనేక విధాలుగా రుణాలు అందిస్తూ వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని ఎంపీ రాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుర్మిద్ద అధ్యక్షతన ఏర్పాటు చేసిన నారీశక్తి వందన్ కార్యక్రమానికి ఎంపీ రాములు, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శక్తి ఎంతో గొప్పదని, నేటి మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి బలోపేతం దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఆర్థిక స్వాలంభన దిశగా మోడీ వారిని ప్రొత్సహిస్తున్నట్లు తెలిపారు. పీఎం సురక్ష భీమా, పీఎం జీవనజ్యోతి, పీఎం జన్ధన్, భీమా యోజన, అటల్ పెన్షన్‌లతో పాటు మరెన్నో పథకాలను ప్రవేశ పెట్టి సామాజిక భద్రత కల్పిస్తున్నారన్నారు. అయుష్మాన్ భారత్‌లో భాగంగా ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం అని, మహిళలకు భరోసా లాంటి పథకాలకు శ్రీకారం చుట్టి భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత ధనికమైన దేశంగా తీర్చిదిద్దేందుకు మోడీ కృషి చేస్తునా న్నరని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా పోతుగంటి భరత్‌ప్రసాద్ వస్తున్నారని, భరత్‌ప్రసాద్‌ను ఆశీర్వదించి మోడీ ప్రధాని అయ్యేందుకు తమ వంతు పాత్ర పోషిం చాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి, రామస్వా మి, మోహన్‌రెడ్డి, బండేలా రామచంద్రారెడ్డి, కృష్ణగౌడ్, రాఘవేంద ర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, జంగయ్యయాదవ్, మట్ట పరమేష్‌గౌడ్, నర్సింహ్మ, శశిధర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.



నారీశక్తి వందన్ కార్యక్రమానికి హజరైన కమల దళం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

## ఆపరేషన్ చేసి ప్రాణం పోసిన ఎమ్మెల్యే

**- మరోసారి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా సర్జరీ చేసిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యుల అభినందనలు**

**అచ్చంపేట,మార్చి06 ప్రభాతవార్త:**కటక పేదరికంలో జీవిస్తున్న మహిళకు అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా సర్జరీ చేసి ప్రాణంపోసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం లింగాల మండలం అవసలికుంట గ్రామానికి చెందిన బాలమణి గత కొన్ని రోజుల నుంచి గర్భ సంచి సమస్యతో బాధపడుతున్న పేదమహిళ అయిన బాలమణి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి సీజరియేన్ కొరకు వచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంబంధిత మహిళకు సీజరియేన్‌కు సంబంధించిన అన్ని వసతులుఏర్పాటు చేయాలని డాక్టర్లకు ఆదేశాలు జారీ చేసి స్వతహాగా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాధిత మహిళలకు గర్భసంచి ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారు. మహిళా కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చి ఆపరేషన్‌ను విజయవంతం చేసిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభువు, డాక్టర్ మహేష్, ప్రశాంత్, పారామెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను అభినందిస్తున్న కుటుంబం

## లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం...

**బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు రాజేష్**

**కల్వకుర్తి,మార్చి06 ప్రభాతవార్త:** అన్నదానం అన్ని దానాల్లోకెల్లా మహాదానమని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు రాజేష్ పేర్కొన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆకలితో అలమటించిపోతున్నాయని ఆయన అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో బస్టాండ్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వైద్యులు రాజేష్, ఆర్య వైశ్య మహాసభ జిల్లాఅధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడంద్వారా ఎంతోపుణ్యం చేసుకున్న వారవుతారన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్‌అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ పేదప్రజలు ఆకలితీర్చడంతోపాటు బస్సులలో ప్రయాణించేవారి ఆకలి తీర్చడానికి ఈకార్యక్రహం ఎంతో దోహద పడుతుందన్నారు. కల్వకుర్తికి చెందిన పారిశ్రామిక వేత్త జూలూరి రమేష్‌బాబు తండ్రి చంద్రమౌళి వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యుల సహకారంతో 400మందికి భోజనం అందించారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఉప్పు ఆంజనేయులు, క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, గుబ్బ కిషన్, రవిగౌడ్, సతీష్, దారమోని గణేష్, సుధీర్ తదితరులు ఉన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి..

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్ చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేశ్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లు రాష్ట్ర ప్రభుత్వంను డిమాండు చేశారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ కు పార్టీ నాయకులతో కలిసి వారు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఎల్ఆర్ఎస్ నెంబర్ బిఆర్ఎస్ అని ప్రచారం చేసుకుని ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.20 వేల కోట్ల భారంను ప్రజలపై మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, పుట్టపాక మహేశ్, నాగన్న యాదవ్, బాషా నాయక్, నాయకులు కోళ్ల వెంకటేశ్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాయకులు గులాం ఖాదర్‌ఖాన్, నీలస్వామి, ఉంగ్లమ్, తిరుమల్, బయిల్, శ్రీను, ప్రేమ్ నాథ్‌రెడ్డి, జమీల్, ఎం.డి.గౌస్, రహీమ్, వినోద్, గోపాల్, జోహెబ్, సూర్యవంశం గిరి, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మాట్లాడుతున్న నాయకులు

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం..

**వనపర్తి టౌన్ మార్చి 6 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో 11వ వార్డు రామ్‌నగర్ కాలనీకి చెందిన రాములు యాదవ్ బుధవారం నాడు మరణించడం జరిగింది. వార్డు కౌన్సిలర్ సుమిత్ర, యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీశ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్స్ జయసుధ, మధుగౌడ్, బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెం కొండ సూరి అందరు కలిసి మరణించిన రాములు యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామి ఇవ్వడం జరిగింది.



ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దేవరకద్రలో ప్రధాని పర్చువల్ సమావేశం..

**దేవరకద్ర,మార్చి 06 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుదవారం డ్వాక్రా మహిళలతో ప్రధాని నరేంద్రమోడి పర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. బిజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో మహిళా సంఘాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రశాంత్‌రెడ్డి ఇంట్లో జరిగిన ఈ కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర నాయకురాలు పద్మజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రత్యక్ష ప్రసారాన్ని మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ బిజేపి పార్టీ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లి కన్వీనర్ రమేష్, కృష్ణంరాజు, వాకిటి రాజు, చంటి, అంజి, వెంకటేష్, వీరేశ్‌లతో పాటు మహిళలు, పార్టీ నాయకులు తదితరులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.



పథాని ప్రసంగాన్ని వింటున్న మహిళలు

## బాల్యాన్ని రక్షించుకుందాము.. : సురేందర్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త :** ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడడానికి కావాల్సి నటువంటి ప్రణాళికలను ఏర్పరచుకొని శ్రద్ధ శక్తులతో చదువుకోవాలని, బాల్యాన్ని రక్షించుకుందామని సంరక్షణ అధికారి సురేందర్ అన్నారు. బుధవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు జీవితంలో ఎలా విజయవంతం కావాలి. సమస్యలు రాకుండా సరైన పోషకాహారం తీసుకుంటు, మంచి అలవాట్ల ఏర్పరచుకొని మంచి నడవడిక నేర్చుకోవాలని అని సూచించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రేమ ముసుగులో పడిపోకుండా, తల్లితండ్రుల యొక్క త్యాగాలను, వారి ఆశలను, ఆశయాలను, భవిష్యత్తును గుర్తుంచుకొని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఏదైనా సమస్యలు వుంటే భయపడకుండా తల్లిదండ్రుల కి, ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. అక్రమంగా ఎవరైనా పిల్లలను దత్తత తెచ్చుకుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కి కాల్ చేసి చెప్పాలని ఆయన వివరించారు. డీసీపీయూ కౌన్సిలర్ స్వరూప మాట్లా డుతూ పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాల ని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ బాలరాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంరక్షణ అధికారి సురేందర్

## విద్యార్థులకు పెన్నులు ప్యాడులు పంపిణీ..

**కొత్తకోట, మార్చి 6, ప్రభాతవార్త :** కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు ప్యాడులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ మార్గాలలో తోచిన విధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్య, భవిష్యత్ పైన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే పాలెం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, లోకా రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు మరియు యువకులు దాసరి సాయి, చీర్ల నర్సింహ, మోహన్, చారి, అయ్యపురెడ్డి, జి.కురుమూర్తి రవి, చందు, సి.కురుమూర్తి, జే.కురుమూర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# కల్లబొల్లి కాంగ్రెస్ మాటలు నమ్మకండి..!!

**-మోసపూరిత గ్యారంటీల మ్యానిఫెస్టోలకు మరొకసారి మోసపోకండి..**

**- భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్**

**భూత్పూర్, మార్చి6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి అన్నారు. మోసపూరిత గ్యారంటీలను నమ్మి గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు తమ తప్పిదాన్ని గుర్తిస్తున్నారని అన్నారు. బుధవారం భూత్పూర్‌లోని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తో కలిసి విలేకరులతో మట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు, మోసపూరిత మ్యానిఫెస్టోను గుడ్డిగా నమ్మి కాంగ్రెస్‌ను గెలిపించారని, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఆదాయమే ధ్యేయంగా పెట్టుకుందని విమిర్శించారు. ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి రు.20వేల కోట్లను దోచుకుని ఆదాయాన్ని పెంచుకుంటున్నారని విమర్శించారు. రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ఆహర్నిశలు శ్రమించి తెగించి తెలంగాణ తెచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌నే బలపరుస్తూ కారు గుర్తుకే ఓటు వేసి పూర్వవైభవాన్ని తేవాలని పిలుపునిచ్చారు.

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలే ..**

**-మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్**

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు అమలు నోచని హామీలను గుప్పించి ఒకటి రెండు తప్పా మిగిలినవన్ని ఇంతవరకు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోడానికి తమ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు అమలుకు నోచని హామీలను ప్రజలకు గుప్పించి గద్దెనెక్కి ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, తమ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను, తమ ప్రభుత్వాన్ని విమర్శించడమే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. తమ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చెప్పకుండానే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా తమ మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన షాదీముబారక్, కల్యాణలక్ష్మి, రైతు బంధు, ఫింఛన్లు వంటి సంక్షేమ పథకాలను పక్కన పెట్టారని, తమ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు చేస్తే కక్షసాధింపు చర్యలుగా ఇళ్లులేని నిరుపేదలపై ఎంక్వయిరీలపై ఎంక్వయిరీలు పెట్టి డబుల్ ఇళ్లను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడితే కాంగ్రెస్‌కు ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా మత్స్యసహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ మేకల సత్యనారాయణతో పాటు నాయకులు మొహ్మద్ ఆహ్మద్, పులిగుర్ల మల్లేష్, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్య గౌడ్, కొత్తమొల్ల ర శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్, మండల పరిషత్ చైర్మన్లు బస్వరాజ్‌గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డి

# మహిళా ఉన్నతికి శ్రమిస్తున్న మహిళా పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ..

**నారి శక్తివందన్ అభినందన్ ప్రధాని వర్చువల్ కార్యక్రమం.. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

**వనపర్తి ప్రతినిధి మార్చి 6 ప్రభాతవార్త:** మహిళా ఉన్నతికి అనుక్షణం శ్రమిస్తున్న మహిళా పక్షపాతి ప్రధానమంత్రి మోడీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. బుధవారం వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో నారి శక్తివందన్ అభినందన్ కార్యక్రమంను ప్రధానమంత్రి వర్చువల్ గా నిర్వహించడం జరిగింది. ముందుగా నారీ శక్తి వందన్ అభినందన్ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా కాలనీ మహిళలతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గడిచిన పదేళ్లలో మహిళాభ్యున్నతికై అనేక సంస్కరణలు తీసుకొచ్చారని మహిళా ఆత్మగౌరవకోసమై రూ. 11 కోట్ల మరుగుదొడ్లు, కట్టెల పొయ్యి ద్వారా వంట చేసి అనారోగ్యానికి గురవుతున్నా మహిళ మూర్తులను పీఎం ఉజ్వల యోజన ద్వారా 10కోట్ల ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 2020 నుంచి 2029 వరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 12 వారాలు స్థానంలో 26 వారాలు చేశారని, స్వాతంత్రం వచ్చి 60 ఏళ్ల వరకు బ్యాంకు మెట్లెక్కని మహిళలకు 50 కోట్ల జీరో జన్ ధన్ అకౌంట్లు తెరిపించారని, 4 కోట్ల మహిళలకు పీఎం ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇల్లు నిర్మించి గృహ ప్రవేశం చేయించారని ఆయన గుర్తుచేశారు. పురిటిలోనే అమ్మాయిలను చంపేస్తున్నారని తద్వారా బాలికల జనాభా తగ్గుదలను గుర్తించి పీఎం సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల జనాభాను పెంచారని, జాతీయ హెల్త్ మిషన్‌తో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించి శిశువు మాతృమరణాలను పూర్తిగా తగ్గించారని ఇలాంటి అనేక పథకాలు కేవలం మహిళాల కోసమే ప్రవేశపెట్టి మహిళ పక్షపాతిగా నిలిచిన ప్రధాని నరేంద్రమోడీకి మహిళలంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి, రమణ, జిల్లా ఉపాధ్యాక్షులు సుమిత్రమ్మ , బి.కుమారస్వామి, ఏ.సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, పట్టణ అధ్యక్షులు బచ్చురాము తదితరులు పాల్గొన్నారు.



నారి శక్తివందన్ అభినందన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

# జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలు..

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 06 ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు (ఐటిబిపి ఇండె టిబెటన్ బోర్డర్ పోలీస్) నారాయణపేట జిల్లాకు రెండు కంపెనీలు వచ్చిన సందర్భంగా బుధవారం ఉదయం కేంద్ర సాయుధ బలగాల ఇన్‌స్పెక్టర్లు భూపాల్‌సింగ్‌లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీగా జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే చెక్‌పోస్టుల దగ్గర నిఘా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎన్నికలు నిస్పక్షపాతంగా జరిగేలా చూస్తామని అందుకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఇన్‌స్పెక్టర్లు భూపాల్‌సింగ్, కేసరిసింగ్, ఎస్సై రాజేంద్రపాల్ పాల్గొన్నారు.



జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

# బిజేపితోనే సుస్థిర పాలన సాధ్యం: పద్మజారెడ్డి

**దేవరకద్ర, మార్చి 06 ప్రభాతవార్త:** బిజేపితోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పద్మజారెడ్డి అన్నారు. దేవరకద్రలో బుదవారం డ్వాక్రా మహిళలతో ప్రధాని నరేంద్రమోడి పర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. బిజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో మహిళా సంఘాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి పద్మజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ గెలుపు తథ్యమని ఆమె అన్నారు. రాబోయే మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు లక్ష ఓట్లతో బిజేపి విజయదుందిబి మోగిస్తుందన్నారు. దేశాభివృద్ధికి ప్రధాని ఎంతగానో కృషిచేశారన్నారు. అందుకే బిజేపిని ప్రతి ఒక్కరు ఆదరించి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. దేశప్రజలంతా బిజేపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీ చేసిన అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్శితులు అవుతున్నారన్నారు. అలాగే పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ విజయలక్ష్మీ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో నాయకులు దేవయ్య, అసెంబ్లి కన్వీనర్ రమేశ్, రాజగోపాల్, కృష్ణంరాజు, రాచాల రాజు, వాకిటి రాజు, చంటి, అంజి, వీరేశ్‌లతో పాటు మహిళా సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న పద్మజారెడ్డి

# రెవెన్యూ డివిజన్ సాధనకు సహకరించండి కాంగ్రెస్ నేతల వెల్లడి

**ఆత్మకూర్, మార్చి 6, ప్రభాతవార్త :** అభివృద్ధిలో వెనుకబాటుకు గురైన ఆత్మకూరు పట్టణాన్ని రెవిన్యూ డివిజన్ సాధించేందుకు ప్రజలు ఆశీర్వదించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రమేష్ మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి తులసి రాజు యాదవ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు మహబూబ్‌నగర్ పట్టణంలో కొనసాగనున్న ప్రజా దీవెన సభకు ఆత్మకూరు మండలం నుండి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆదేశించి వారు మాట్లాడుతూ తాలుకాకేంద్రమైన ఆత్మకూరు పట్టణాన్ని నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలుగా విడదీసి ఆత్మకూరుకు తీరని అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ సాధించి పెట్టడం ద్వారానే ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ సాధన సులభతరం అవుతుందని వారు కోరారు. అంతేకాకుండా అన్ని రంగాలలో వెనుకబడిన ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు నియోజకవర్గ ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలకు వారు వాహనాలను ఏర్పాటు చేసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా గాలిపంపు శ్రీనివాసులు ఆత్మకూరు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజా దీవెన సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

# పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..

**పరీక్షల సన్నద్ధతపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో సమావేశం**

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి మార్చి 6 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తెలిపారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుతున్న పదోతరగతి విద్యార్థులు పరీక్షలు సన్నద్ధతపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల్లో గతేడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందిందని, వారికి చదవడంలో ఏవైనా సందేహాలుంటే అధ్యాపకులు నివృత్తి చేయాలని సూచించారు. పరీక్షల్లో అతి ముఖ్యమైన అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చక్కని ఆహార నియమాలు పాటించాలని ఏవైనా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఏఎస్సీడీవో మల్లేషం, సూపరింటెండెంట్ , హెడబ్ల్యూవోలు, ట్యూటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి ఘన సన్మానం



**కొత్తకోట మార్చి6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైనా డాక్టర్ జి.చిన్నారెడ్డిని బుధవారం కొత్తకోటకు చెందిన కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోయేజ్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల బాబన్న, రావుల కరుణాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వన్నె తెచ్చిన నేత చిన్నారెడ్డికి ఈ అరుదైన గౌరవం దక్కడం సంతోషంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా పని చేశాడని ఇటీవల ఎమ్మెల్యే టికెట్‌ను కూడా త్యాగం చేసి అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు.

## స్థానిక సంస్థల శాసనమండలి బరిలో బీఆర్ఎస్..

**ఒకటి, రెండు రోజులలో అభ్యర్థి ఖరారు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి మార్చి 6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల శాసన మండలి బరిలో బీఆర్ఎస్ ఉంటుందని ఒకటి, రెండు రోజులలో అభ్యర్థి ఖరారు అవుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో గెలుపు ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదేనని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. మొత్తం ఓట్లు 1445 మంది బిఆర్ఎస్ తరపున పార్టీ బీ ఫారం మీద గెలిచింది. 1006 మంది అని, వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారే ఉన్నారని తప్పకుండా బిఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు.

## ఈ నెల 9న మత్స్య సహకార సంఘం ఎన్నికలు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 06 ప్రభాతవార్త :** జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నికలకు సంబంధించి ఈనెల 9న జిల్లా మత్స్య సహకార సంఘం కార్యాలయంలో 11 మంది డైరెక్టర్ల ఎన్నిక కోసం ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 1 గం.ల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు మత్స్య సహకార సంఘం జిల్లా అధికారి కె. టాటాస్ పాల్ తెలిపారు. కాగా 11 మంది డైరెక్టర్ల స్థానాల ఎన్నిక కోసం మొత్తం 20 మంది నామినేషన్లు దాఖలు చేశారని, ఆ డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించిన పోలింగ్ 9న జరుగుతుందని అదేరోజు మధ్యాహ్నం 1.30 గం.లకు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఫలితాలు వెల్లడించిన మూడురోజుల వ్యవధిలోపు టీచర్ బేరర్ల ఎన్నిక ఉంటుందని ఆయన తెలిపారు.

## హస్నాపూర్, శేర్పల్లిలలో ఎఎంఓ పర్యటన..!!

**భూత్పూర్, మార్చి 6, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం హస్నాపూర్, శేర్పల్లి(హెచ్)లలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్ని జిల్లా విద్యా శాఖ అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శేర్పల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చే సి విద్యార్థుల ప్రజ్ఞా ప్రతిభా పాఠవాల్ని పరిశీలించి విద్యార్థులిచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందారు.



# అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

● ఐదు మంది కౌన్సిలర్ల డిమాండ్

**అమరచింత మార్చి 6 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరపాలని కౌన్సిలర్లు,విజయ రాములు,రాజశేఖర్ రెడ్డి,మంగ లావణ్య,సింధుజ,పారుపల్లి ఉష డిమాండ్ చేశారు.బుధవారం అమరచింత మున్సిపాలిటీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టియుఎఫ్ఐడిఎస్ నుండి 18 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని పట్టణంలో ఒకటో వార్డు నుండి పదో వార్డు వరకు సిసి రోడ్ల నిర్మాణం కోసం ఐదు కోట్లు నిధులతో సిసి రోడ్లు వేశారని అలాగే మున్సిపాలిటీ 10 వార్డులలో సిసి రోడ్లు మున్సిపాలిటీ తీర్మానం చేసిన బిజెపి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడవ వార్డు కౌన్సిలర్ పారుపల్లి ఉష వార్డులో సిసి రోడ్లు వేయకుండానే బిల్లులు డ్రా చేశారని వారు తెలిపారు. పట్టణంలో 42 లక్షల నిధులతో భారత్ పెట్రోల్ బంక్ నుండి దశమి కట్ట వరకు నాణ్యతలేని డివైడర్ పనులు చేపట్టారని కాంట్రాక్టర్,ఏఈ అవినీతికి పాల్పడి సిమెంట్ పిల్లలతో డివైడర్ నిర్మించారని ఇప్పటికి డివైడర్ పగులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

తుందని వారు తెలిపారు.అలాగే గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మొక్కలపై పంపిణీ కార్యక్రమంలో భాగంగా గత నాలుగు సంవత్సరాల నుండి 65 లక్షలు హరితహారం మొక్కలపై ఖర్చుపెట్టిన పట్టణంలో 65 మొక్కలు కనబడడం లేదని వారన్నారు.9వ వార్డులో ఎలాంటి మురుగు కాలువలు,ముళ్ళ కంపలు లేని వార్డులో బిజెపి తో 53 లక్షలు పనులు చేపట్టామని నిధులు కాజేశారని వారు తెలిపారు.గత రెండు సంవత్సరాల నుండి పట్టణంలో తడి చెత్త తరలించడానికి రెండు వాహనాలలో 26 లక్షలు నిధులు డ్రా చేశారని,అలాగు మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యం కోసం నాలుగు సాముహిక మరుగుదొడ్ల నిర్మాణం కోసం నాలుగు లక్షల నిధులు మంజూరు అయితే మున్సిపల్ చైర్పర్సన్,కమిషనర్,ఏఈ అకౌంటెంట్ కుమ్మక్కై ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణం 20 లక్షలు వారు తెలిపారు. దేశ ప్రకాష్ రెడ్డి మున్సిపాలిటీ కోసం రెండు కంప్యూటర్లు వితరణ చేస్తే మున్సిపాలిటీ అధికారులు మూడు లక్షలు కొనుగోలు చేసినట్లు బిల్లు డ్రా చేశారని వారు తెలిపారు.గత రెండేళ్లుగా జాతీయ పండుగలు పేరుతో ఐదు ఖర్చు పెట్టారని,సున్నం,బ్లీచింగ్ పౌడర్ కు 18 లక్షలు బిల్లులు అధికారులు,మున్సిపల్ చైర్పర్సన్ కుమ్మక్కై అవినీతికి పాల్పడారని వారు తెలిపారు.పట్టణంలో కుక్కల బెడద నివారణ కోసం కుక్కల కుటుంబ నియంత్రికరణ కోసం 72000 ఖర్చు పెట్టడం ఆశ్చర్యంగాఉందనివారు తెలిపారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి స్పందించి అమరచింత మున్సిపల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ చైర్పర్సన్,కమిషనర్,అకౌంటెంట్ పై విచారణ జరపాలని వారు ముక్తకంఠంతో కోరారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**మల్దకల్ మార్చి 6 ప్రభాతవార్త:** మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సందర్శించి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారితో పాటు డిఈసి కన్వీనర్ సభ్యులు ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం మాథ్స్ ఐబి జంతు శాస్త్రం పరీక్ష జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 75 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 74 మంది హాజరైనట్లు ఒకరుగైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నరసింహులు, డిపాంట్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు.

## గ్రూప్ 1 శిక్షణకు దరఖాస్తు చివరి తేది నేడే

**గద్వాల ప్రతినిధి మార్చి6 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు కోచింగ్ దరఖాస్తుకు నేడే చివరి తేది అని జోగులాంబ గద్వాల బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు టి.ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల్ కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బిసి స్టడి సర్కిల్ నందు టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు డిగ్రీ అర్హత కలిగిన జోగులాంబ గద్వాల్ వనపర్తి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ నెల 7వ తేది సాయంత్రం 5 గంటల లోగా మొదటి రైల్వే గేట్ దగ్గర గల బిసి స్టడీ సర్కిల్, జోగులాంబ గద్వాల్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలు మించరాదని,దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క యస్‌యస్‌సి, ఇంటర్, డిగ్రీ, క్యాస్ట్, లేటేస్ట్ ఆదాయం, ఆధార్‌కార్డు, 2 ఫోటోలు తీసుకుని నేరుగా బిసి స్టడి సర్కిల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్ డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందిస్తామని మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం.08546 293022, 99085 60268 నెంబర్‌లకు సంప్రదించాలన్నారు. టిటియన్, బిల్డింగ్ , పాత యల్ఐసి ఆఫీసు, మొదటి రైల్వే గేట్ దగ్గర,గద్వాల్ టౌన్ జోగులాంబ గద్వాల్ నందు ఆఫీసు వేళలలో సంప్రదించాలన్నారు.

## మామిళ్ళపల్లిలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం

**ఉప్పునుంతల,మార్చి6 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శివస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 41 రోజుల పాటు పవిత్రమైన దీక్ష చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లాలోని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి శివస్వాములు బయలుదేరి వెళ్లారు.గురుస్వామి కృష్ణచారి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వామి కృష్ణచారి, శివస్వాములు నాగేష్,శివ, మహేష్, రమేష్, వెంకటయ్య, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



సిసి రోడ్డు నాణ్యతను పరిశీలిస్తూ కొలతలు చేపడుతున్న ఏఈ పాండురంగారావు

**ఇటిక్యాల మార్చి 6 ప్రభాతవార్త:** మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని కొలతల ప్రకారం సిసి రోడ్లను వేయాలని గుత్తే దారులను మండల పరిధిలోని షేకుపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో వేస్తున్న సిసిరోడ్ల పనులను ఏఈ పరిశీలించారు.అలాగే మొదటి రోజు వేసిన సిసి రోడ్డును కొలతల ప్రకారం నిర్మాణం చేపట్టారా అని కూలీలతో కొలతలు చేయించి పరిశీలించారు.గ్రామాలలో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్లను ఎస్టిమేట్ ప్రకారం 12 ఫీట్ల 4ఇంచులు వెడల్పు,6 ఇంచుల ఎత్తు 135 మీటర్ల దూరం లో సిమెంట్ కంకర మిక్సింగ్‌లో నాన్నతోపాటు నుంచి సిసి రోడ్లను వేయాలన్నారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తే సిసి రోడ్లు కొన్ని సంవత్సరాల పాటు ప్రజలకు వినియోగంలో ఉంటాయని గుత్తేదారులను ఆదేశించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 06 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా కల్వకుర్తి డిపోలో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సులలో ప్రయాణించే వివిధ రంగాలకు చెందిన వారితో కలిసి ఆర్టీసీ ఉద్యోగులు మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వాసుపత్రి సర్జన్ డాక్టర్ యశోద, డిపో మేనేజర్ సుభాషిణిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆర్టీసీ మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలను, మహాలక్ష్మి వంటి పథకాలను వినియోగించుకోవాలన్నారు. మహిళా దినోత్సవంసందర్భంగా మహిళ ఉద్యోగులను సన్మానించారు. ఉద్యోగ సంఘ నేతలుదార సుందర్,పాండురెడ్డి,శ్రీధర్,శ్రీను,మల్లయ్య, మహిళా ఉద్యోగులు సరళ,జయ్‌మేర్సీ,శేషమ్మ,సంతోష, పారిజాత, కల్పన తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**శ్రీరంగాపురం మార్చి6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఆకర్షణీయమైన భోధనాభ్యాసన సామాగ్రి ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించారు.స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా కలెక్టర్‌గా భార్గవ్,జిల్లావిద్యాశాఖధికారిగా చైతన్య,మండల విద్యాధికారిగా కార్తీక్, ప్రధానో పాధ్యాయురాలీగా సంధ్య వ్యవహరించారు.మొత్తం 24మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగావ్యవహరించారు.స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉత్తమ బోధన అందించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్,నోడల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం



**గోపాలపేట మార్చి6 ప్రభాతవార్త:** ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెలచిన్నారెడ్డికి ప్రజలు అడుగడుగునానీరాజనాలు పలికారు.డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పదవి తీసుకున్న సందర్భంలో మొదటిసారిగా వనపర్తి జిల్లాకు వస్తున్న సందర్భంగా గోపాలపేట బుద్ధారం తదితర గ్రామాలలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. హైదరాబాద్ నుండి నేరుగా బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయాన్ని డాక్టర్ చిన్నారెడ్డి దర్శించుకున్నారు.గండి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పదవి పొందిన డాక్టర్ చిన్నారెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతించారు.గండి ఆంజనేయ స్వామి ఆలయంలో చిన్నారెడ్డి పేరుపై అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోపాలపేట మీదుగా వనపర్తికి వస్తున్న ప్రణాళిక సంఘం అధ్యక్షుడికి గోపాలపేటలో బాణసంచారాలు కాల్చి రోడ్‌షో ఏర్పాటు చేశారు. గోపాల పేటలో కాంగ్రెస్ నాయకులు గజమాలవేసి పెద్ద ఎత్తున నీరాజ నాలు పలికారు.కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు చిన్నారెడ్డిజిందాబాద్ నినాదాలతో



గోపాలపేటలో చిన్నారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు.తాడిపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుంద్రాతి గణేష్‌గౌడ్ చిన్నారెడ్డిని గ్రామాల్లో ఆహ్వా నించి గజమాల వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం చిన్నారెడ్డి సొంత గ్రామమైన జయన్న తిరుమలాపురం సొంతగూటికి వెళ్లి తల్లిదండ్రులతో ఆశీర్వాదం తీసుకున్నారు.అదేవిధంగా నరసంగాయపల్లి గ్రామం లో నాయకులు ప్రజలు కార్యకర్తలు చిన్నారెడ్డికి బాణ సంచారాలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు.అంతకుముందు గోపాలపేటలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చిన్నారెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ కొంకి వెంకటేష్ కాంగ్రెస్ నాయ కులు, సుధాకర్ రావుచాకలి పల్లిఏదుట్ల తదితరగ్రామాల నాయకులు భారీగా పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**అమరచింత,మార్చి 6,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ డిమాండ్ చేశారు.బుధవారం అమరచింత మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం రైతుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సోమనాథ్ కమిషన్ సిఫార్సు చేసిన ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా రైతులకు మేలు జరిగే సోమనాథ్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పై కేంద్ర ప్రభుత్వం కాల్పులు జరిపి రైతుల ప్రాణాలను బలిగొంటున్న కేంద్ర ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వరి పొలాలకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని,ఢిల్లీలో



అమరచింతలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

రైతుఉద్యమంలో అమరులైన కుటుంబాలకుఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివ,తిరుపతి,నాగరాజ్,శ్రీకాంత్, రాజు,రాజశేఖర్, రవి,వెంకటేష్,ముని తదితరులు పాల్గొన్నారు.

# కఠినమైన చట్టాలు ఉన్న మహిళలకు న్యాయం జరగడం లేదు

**వీపనగండ్ల మార్చి6 ప్రభాతవార్త:** కఠినమైన చట్టాలు ఉన్న మహిళలకు న్యాయం జరగడం లేదని తాహసిల్దార్ వరలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని నాల్గవ అంగన్‌వాడి సెంటర్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చదువులో ముందుకు రాణించినప్పుడే సమాజ బాధ్యతలు తెలుస్తాయని మహిళలకు జరుగుతున్న అఘాయిత్యాలు అరికట్టడానికి కృషి చేయడం జరుగుతుందని ఆమెఈ సందర్భంగా అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా వివిధ రంగాలలో రాణించినప్పుడేవారి బాధ్యతలు పెరుగుతాయని ఆమె అన్నారు. ఎప్పుడైతే స్త్రీ చదువు నేర్చుకోవడం మొదలుపెట్టిందో అప్పుడే తాను గృహిణిగా మగవారికి దీటుగా రాణించగలుగుతుందని ఆమెఅన్నారు. ప్రస్తుతం స్త్రీలు అనేక రంగాలలో జడ్జిలుగా తహసీల్దారులుగా వివిధ ఉన్నత రంగాలలో తమ బాధ్యతలు నిర్వహిస్తున్నామని అది ఇంకా పెరగాలని ఆమె ఆకాంక్షించారు. అదే విధంగా మహిళలు ఐక్యంగా ఉంటేనే వారికి న్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు.చెల్లిగా తల్లిగా తమ బాధ్యతలు నిర్వహిస్తూ



సమాజ అవగాహనను కూడా పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మకు తాసిల్దార్ వరలక్ష్మి అంగన్‌వాడి ఉపాధ్యాయులు శాలువాతో కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాలతో అంగన్‌వాడీ టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్ వైజర్ లక్ష్మినారాయణమ్మ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయురాలు మంజుల,హెచ్‌ఎంనాగేశ్వరమ్మ, మహిళాసంఘ నాయకులు,ఎల్లమ్మ, అంగన్‌వాడి టీచర్లు సుగుణభాయ్ సువర్ణ, కమల, మహేశ్వర్, ఎల్లమ్మలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలి

● ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి ● కొండేరులో కొత్త పాత పంచాయితీ కార్యదర్శులకు ఘన సన్మానం

**ఇటిక్యాల మార్చి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు 2 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ బదిలీ చేశారు.అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న మస్తాన్ వలిని అలాగే బీచుపల్లి పంచాయితీ నుండి బదిలీపై కొండేరు గ్రామానికి కొత్తగా వచ్చిన కార్యదర్శి రాజును గ్రామపంచాయితీ వద్ద పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి కొత్త పాత పంచాయితీ కార్యదర్శులను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ సోమనాద్రి మాట్లాడుతూ ఇంతకాలం గ్రామపంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తూ కార్యదర్శి ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అలాగే గ్రామంలో అన్ని వర్గాలకు పార్టీలకతీతంగా ప్రజలకు కావాల్సిన అభివృద్ధి పనులు చేపట్టి



కొత్త పాత పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన దృశ్యం

గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరాజ్,బాబు,బిసన్న, నారాయణ,అయ్యన్న,కొండన్న, దేవన్న, బజారన్న, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత

**బిజినేపల్లి,మార్చి 06 ప్రభాతవార్త:** పాలెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా చేసిన చిక్కంద్ర సుల్తానమ్మ అకాల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి భీమా చెక్కును బుధవారం అందించారు. రూ.2 లక్షల భీమా చెక్కును మృతురాలి భర్త చిక్కంద్ర శివయ్యకు బ్రాంచ్ మేనేజర్ సాయికిరణ్ అందజేశారు. యూబిఐ బ్యాంక్‌లో ఖాతాదారులైన ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు తప్పకుండా చేసుకోవాలని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా దూరమైనప్పుడు ఇంటిల్లిపాది ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఆదాయం కోల్పోయి కష్టాల్లో పడాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే కొంత వరకైనా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడవచ్చునని చెప్పారు. అయితే చాలా మంది ఇన్సూరెన్స్ ప్రీమియం ఎక్కువగా ఉంటుందన్న కారణంతో వెనుకడుగు వేస్తుంటారని, ఈక్రమంలో సామాన్యులకు సైతం తక్కువ అందుబాటులో ఉండాలని తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజనను తీసుకొచ్చిందని తెలిపారు. 2015లో అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా పాలసీ తీసుకున్న వ్యక్తి మరణించిన సందర్భంలో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ సొమ్ము అందుతుందని వివరించారు. చెక్కు అందించిన వారిలో బ్యాంకు సిబ్బంది వెంకటేష్‌నాయక్, స్రవంతి, శిరీష, జాహ్నవి పాల్గొన్నారు.



బీమా చెక్కును అందజేస్తున్న యుబిఐ బ్యాంకు మేనేజర్ సాయికిరణ్

## గుండాల బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**వెల్దండ, మార్చి 06 ప్రభాతవార్త:** ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించి బ్రహ్మోత్సవాల వివరాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి,సందీప్‌రెడ్డి, మిర్యాలరాజయ్య,అరుణ్‌నాయక్, కొమ్ము లింగయ్య,కొమ్ముఅంజయ్య,ఆలయఅర్చకులు కృష్ణయ్యశర్మ, శివకుమార్‌శర్మ, సురేష్‌శర్మలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

**వెల్దండ, మార్చి 06 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంచుకున్న మార్గంలో దైవభక్తి కలిగి ఉండాలని, అప్పుడే మానసిక ప్రశాంతతో పాటు మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, పురుషోత్తంచారి, విష్ణుగౌడ్, మదన్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**మహబూబ్‌నగర్,మార్చి 06 ప్రభాతవార్త:** టీచర్ సపోర్టు గ్రూప్‌లో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాల్సిందిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జడ్పీహెచ్‌ఎస్ ఎనుగొండ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జడ్పీహెచ్‌ఎస్ ఏనుగొండలో నిర్వహిస్తున్న భౌతికశాస్త్ర పరీక్ష నిర్వహణను పరిశీలించి, అదేవిధంగా ఆరవ తరగతి విద్యార్థులతో వారి అభ్యసన ఫలితాలను తెలుసుకున్నారు. తదుపరి పాఠశాల హెచ్‌ఎం అరుణకుమారితో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల కోసం వారు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణను పరిశీలించారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

**బిజినేపల్లి, మార్చి 06 ప్రభాతవార్త:** మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని తాజా,మాజీ సర్పంచ్ అమృత్‌రెడ్డి పేర్కొన్నారు. వట్టెం గ్రామంలో బుధవారం సందడి రాఘవరెడ్డి కిష్టమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినచలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు. ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని యువత ముందుకు వచ్చి సేవాభావంలో కొనసాగాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సందడి ప్రతాపరెడ్డి,పిఎసిఎస్ వైస్‌చైర్మన్‌నరసింహారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయ పరిపాలన దినోత్సవం

**ఉప్పునుంతల,మార్చి06 ప్రభాతవార్త:** మండల పరిధిలో కొరటికల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 24 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ప్రధానోపాధ్యాయుడిగా ఏడవ తరగతి విద్యార్థికి నందు, మండల విద్యాధికారిగా నాగరాజు వ్యవహరించి స్వయం పాలనను అందించారు.ఛాత్రోపాధ్యాయులు మంచివేషధారణను ధరించి బోధనతో ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఉత్తమ బోధనచేసిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులుమహ్మద్‌బురాన్,విఘ్నేశ్వరి, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**ఉప్పునుంతల,మార్చి06 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లప్ప వాగు సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల కింద చదును పనులను బుధవారం స్థానిక ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు పరిశీలించారు. ఉపాధి పనులకు హాజరైన కూలీల మస్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులు వ్యవసాయ పొలాలను చదును చేసుకోవచ్చని ఆయన సూచించారు.కంపచెట్లను తొలగించుకునేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సుఖజీవన్, ఫీల్డ్ అసిస్టెంటు మల్లయ్య, కూలీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బరిలో మంగి విజయ్



**బిజినేపల్లి, మార్చి 06 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం శాసన మండలి స్థానం (ఎమ్మెల్సీ) ఉపఎన్నికలో పోటీ చేసేందుకు ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు మంగి విజయ్ బరిలో ఉన్నారు. మూడు దశాబ్దాలుగా దళిత సంఘాల్లో, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మంగి విజయ్ తనకున్న పరిచయాలతో పోటీలో నిలిచేందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. నోటిఫికేషన్ వెలువడిన నాటినుంచే బడుగు బలహీన వర్గాలకు ఈసరి అవకాశం కల్పించే విధంగా ఇటీవల జరిగిన ఎంపిటిసి సభ్యుల సమావేశంలో తీర్మాణం చేయడంతో ఎంపిటిసిల సభ్యుల సంఘం నుండి తాను పోటీలో నిలిచేందుకు ముంద డుగు వేసినట్లు తెలిసింది. ప్రధాన పార్టీలు ఎమ్మెల్సీ బరిలో నిలిపేందుకు ఒకే సామాజికవర్గానికి సంబంధించిన వ్యక్తులను నిలిపే క్రమంలో బడుగు, బలహీన వర్గాల నుండి పోటీచేస్తే తనకు గెలుపు అవకాశాలు మెం డుగా ఉన్నట్లు పలువురితో చర్చించినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలోని అచ్చంపేట కల్వకుర్తి, కొల్లాపూర్, అలంపూర్, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాలోని జిల్లా, మండల పరిషత్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, జడ్పీటిసి,ఎంపిటిసి సభ్యులు, మున్సిపల్ ఛైర్మన్లు కౌన్సిలర్లతో ఇప్పటికే ఒక దఫాసమవేశాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,450 మంది స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండగా, వీరిలో మెజారిటీ ఓటర్లు బిఆర్‌ఎస్‌కు చెందిన వారే ఉన్నారు.మంగళవారం కెసిఆర్,ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మధ్య జరిగిన చర్చల్లో, పొత్తులో భాగంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులకు సీటు కేటాయించాలని కోరినట్లు తెలిసింది. మెజారిటీలో బడుగు, బలహీనవర్గాలకు చెందిన ఓటర్లు ఉండడంతో తమకు అవకాశం ఇవ్వాలంటే పలువురు కొత్త ఆశావహులతో పోటీలో నిలిచేందుకు సన్నద్ధమయ్యారు. శాసనమండలి స్థానిక సంస్థల కోటా ఎన్నికల్లో ఓటర్లుగా పరిగణించబడుతున్న బడులు, బలహీన వర్గాలు గెలుపు అవకాశాలు లేకపోలేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాదీవెన సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**వనపర్తి టౌన్ మార్చి6 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం నుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా దీవెన బహిరంగ సభ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటుచేసిన మొట్టమొదటి ప్రజా దీవెన సభను జయప్రదం చేయడం కోసం జిల్లాలోని నలుమూలల నుండి ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ వాహన ర్యాలీతో తరలి వెళ్లారు.

## కన్న కొడుకును కడతేర్చిన తండ్రి


తండ్రి చేతిలో హతమైన శివ (ఫైల్)

**బిజినేపల్లి, మార్చి 06 ప్రభాతవార్త:** కన్న కొడుకును కడతేర్చిన సంఘటన బుధవారం నంది వడ్డెమాన్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు జెట్టి నాగయ్య స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాగిన మైకంలో నాగయ్య భార్య తిరుపతమ్మతో గొడవకు దిగి దాడి చేస్తుండగా కొడుకు శివ (18) అడ్డు తగిలినట్లు తెలిపారు. తల్లితో గొడవ వద్దని వారించిన శివను కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. రక్తపు మడుగులో పడిఉన్న శివను కుటుంబీకులు చుట్టుపక్కల వాళ్లు నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కొడుకును హతమార్చిన నాగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు

**బిజినేపల్లి, మార్చి06 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి శివాలయం నందు మహాశివరాత్రి పర్వదినం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చిలుకూరి రంగారావు తెలిపారు. వేద బ్రాహ్మణులచే శనివారం తెల్లవారుజామున బాజా బజంత్రీలతో కొలువుమేలం, హారతి అనంతరం ఏకరుద్రాభిషేకాలు, అర్చనలు, సాయంత్రంవరకు జరుగునని తెలిపారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, రాత్రి శివపార్వతుల కళ్యాణం, అనంతరం భక్తులచే కోలాటాలు, బోళా శంకరుని లీలలను గూర్చిన సినిమా ప్రదర్శన రాత్రి 12 గం.లకు లింగోద్భవ అభిషేకం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. భక్తుల రాకనుదృష్టిలో పెట్టుకొనిప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ తెలిపారు.

## నేడు పెద్ద దగడ గ్రామానికి మంత్రి రాక

**వీపనగండ్ల మార్చి6 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలంలోని వివిధ సమస్యలపై చర్చించిన అందుకోసం చిన్నంబాయి మండలం పెద్దదగడ గ్రామానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తున్నట్లు వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి గ్రామంలో ఉన్న సమస్యలపై మాట్లాడటం కోసం మంత్రి దగ్గరకు రావాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిని కలిసిన డిసిసి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్

**అమరచింత, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బుధవారం అమరచింత పటానికి చెందిన డీసీసీ జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్ మర్యాదపూర్వకంగా డాక్టర్‌జిల్లెల చిన్నారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇరుముడితో శ్రీశైలం మల్లన్న సన్నిధికి శివభక్తులు

**లింగాల, మార్చి 06 ప్రభాతవార్త:** శివ భక్తులు ఇరుముడితో బుధవారం శ్రీశైలం మల్లన్న సన్నిధికి తరలివెళ్లారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా శివస్వాముల ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. శ్రీశైలం వెలసిన మల్లన్న స్వామికి 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో దీక్ష తీసుకున్న శివస్వాములు సామూహికంగా ఉదయం అభిషేకం, పడిపూజతో పాటు సాంప్రదాయ రీతిలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శివ గురుస్వాములు కోనేటి వెంకటస్వామి, కొత్తకుంటపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, కుర్మయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**బిజినేపల్లి, మార్చి 06 ప్రభాతవార్త:** జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్‌కుమార్ మంగనూరు గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలో ఉన్న తాగునీటి ఎద్దడి గురించి తెలుసుకుని మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య నివారించాలని ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ లీకేజీలు లేకుండా చూడాలని, పని చేయని మోటార్లువెంబడే రిపేర్ చేయించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిరుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులకుచదవడం, రాయడంఉన్నతంగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. గ్రామ నర్సరీని సందర్శించి 100 శాతం జర్మినేషన్ ఉండేటట్లుచూడాలని కార్యదర్శిని ఆదేశించారు. పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలనిపంచాయతీ కార్యదర్శిఆదేశించారు. గ్రామస్తులు వెటర్నరీ డాక్టర్‌ను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విమల, ఫీల్డ్ అసిస్టెంట్ కురుమూర్తి గ్రామస్తులు ఉన్నారు.

## పాలమూరు ప్రజా దీవెన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, మార్చి 06 ప్రభాతవార్త:** పాలమూరులో నిర్వహించిన ప్రజా దీవెన సభకు కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సారి సొంత జిల్లాకు విచ్చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ శ్రేణులు తరలిన వాహన శ్రేణిని జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

**వీపనగండ్ల మార్చి6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో తలపెట్టిన ప్రజా దీవెన సభకు వీపనగండ్ల మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్న ఈ సభకు వీపనగండ్ల మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిక్షస్తున్న తరుణంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రజాదీవెన సభను జయప్రదం చేసేటందుకోసం జిల్లాలోని నలుమూలల నుండి ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈసందర్భంగాకాంగ్రెస్ పార్టీ నాయకులుబసవరాజుగౌడ్, వంగల వెంకటరెడ్డి, మండల రైతు నాయకులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు బాబూజీ గౌడ్ తదితర నాయకులు సభకు తరలి వెళ్లారు.

**అమరచింత, మార్చి6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే పాలమూరు ప్రజా దివెన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్య సభకు బుధవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే సభలో ప్రజలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు హామీని ప్రకటించే అవకాశం ఉందని వనపర్తి జిల్లా డీసీసీ కార్యదర్శి అయూబ్ ఖాన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే పాలమూరు ప్రజా దీవెన సభకు అమరచింత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులుకేజీ మహేందర్‌రెడ్డి, పురంరాజు, పి విష్ణు, ఏకేవెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, తౌఫిక్, తరలి వెళ్లారు.

## శాంతికుమార్‌కు ఎంపి టికెట్ కేటాయించడంపై హర్షం

**మహబూబ్‌నగర్, మార్చి 06 ప్రభాతవార్త:** బిసి నాయకులు శాంతికుమార్‌కు ఎంపి టికెట్ కేటాయించడంపై ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరమ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బిసి నాయకులకు ఎంపి టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ బిసి నాయకులకు కాకుండా ఇతర నాయకులకు టిక్కెట్ ఇచ్చినటువంటి పార్టీలో కూడా పునరాలోచన చేసి బిసి నాయకులకు ఎంపి టికెట్ ఇవ్వాలని ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు కొట్ల కిశోర్ కోరారు. కార్యక్రమాలలో ఓబిసి డెవలప్‌మెంట్ ఫోరమ్ యువత అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, ఓబిసి నాయకులు చింతసాయి, బోయ విజయ్, అంజి, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.




## పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంచిత్ గంగ్వార్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 6, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తింపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తించి పన్నుల వసూళ్ల వంత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహించవద్దని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందలు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలలో బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రదేశాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పార్కుల్లో పక్షులు, ఇతర మూగ జీవుల కోసం నీటి కుంటల ఏర్పాట్లు చేయాలని సూచించారు. నర్సరీలలో లక్ష్యానికి తగ్గట్లుగా మొక్కల లభ్యతను ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ వార్డుల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ సహా పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత, మున్సిపాలిటీల కమిషనర్లు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణం

● 13 ఏళ్లపాటు డిసిసి అధ్యక్షుడిగా సేవలు ● నేడు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొత్వాల్ పదవి బాధ్యతల స్వీకరణ


సీఎం రేవంత్‌రెడ్డితో ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి 06 ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకొని, 1983 నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, 40 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో ఉన్న ఒబేదుల్లా కొత్వాల్ సేవలను గుర్తించిన రేవంత్‌రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

**ఒబేదుల్లా రాజకీయ జీవితం :** ఇంటర్మీడియట్ చదివిన రోజుల నుంచే విద్యార్థి నాయకుడిగా ఎదిగిన కొత్వాల్ పిడిఎస్‌యు, ఇతర సంఘాల్లో చురుకుగా పని చేశారు. 1983 నుంచి 85 వరకు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా, 1986 నుంచి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1987 నుంచి1992 వరకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 18 ఏళ్ల పాటు డిసిసి అధికార ప్రతినిధిగా పని చేశారు. 1986లో న్యాయవాద వృత్తి చేపట్టి అణగారిన ప్రజలకు సేవలందించారు. 1992లో డిసిఎంఎస్ ఛైర్మన్‌గా ఎన్నికై 1995 వరకు ఆ పదవిలో ఉన్నారు. 2005 నుంచి 2010 వరకు స్థానిక మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న కొత్వాల్ వ్యవహరించారు. 2012 ఏప్రిల్ మొదటిసారి డిసిసి అధ్యక్షుడిగా ఎంపికై అప్పట్లో ఏపిలోనే 49 ఏళ్ల ప్రాయంలో ఆ పదవిని పొందిన పిన్న వయస్సు నేతగా కొత్వాల్ పేరొందారు. కొత్వాల్ 13 ఏళ్లపాటు డిసిసి అధ్యక్షుడిగా పని చేశారు. ఐఎన్‌టియుసి జాతీయ కౌన్సిల్‌మెంబర్‌గా ఉంటూ కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్నారు. ఏఐపిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పలు విదేశీ పర్యటనలు చేశారు. గురువారం ఉదయం 10.30 గం.లకు ఒబేదుల్లా కొత్వాల్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా హైదరాబాద్‌లోని నాంపలిలలో గల రాష్ట్ర హజ్‌హౌస్‌లో గల కార్పోరేషన్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఉమ్మడి జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నారు.

## కన్నుల పండువగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులను సన్మానిస్తున్న ఆలయ ఫౌండర్

**కల్వకుర్తి, మార్చి06 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీలక్ష్మిపద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వెల్దండ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు



అంజనేయులుతో పాటు పలువురు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వమనోహర్ ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా కీ॥శే॥ డాక్టర్ విజయ్‌కుమార్ కుమారులు ప్రదీప్, భరత్‌లు రూ.20వేలు విలువ చేసే 250 గ్రాముల గాయత్రి హారాన్ని దేవాలయ చైర్మన్ కల్వమనోహర్, కల్వహరికృష్ణల సమక్షంలో స్వామి వారికి బహుక రించారు. పారాయణాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వ హించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్య క్రమంలో కల్వ నరేందర్, రవి, గుబ్బ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మోదీని మహిళలు ఆశీర్వదించాలి

● బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ
● మహబూబ్‌నగర్ బిజెపి కార్యాలయంలో నారీ శక్తివందన్ కార్యక్రమం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 06 ప్రభాతవార్త:** మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కేంద్రంలోని మోదీ ప్రభుత్వ లక్ష్యం అని, మహిళల అభ్యున్నతికి అన్ని విధాలా కృషి చేస్తున్న మోదీని మహిళా లోకం ఆశీర్వదించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, నారీశక్తి వందన్ కార్యక్రమంలోభాగంగా మహబూబ్‌నగర్ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్‌లలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని డ్వాక్రా మహిళలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబ కష్టాలు తీర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని, గ్రామీణ ప్రాంత మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చామన్నారు. పేదింటి మహిళల కట్టెలపొయ్యి కష్టాలు తీర్చి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ముద్ర లోన్ల కింద డ్వాక్రా మహిళలకు రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కులవృత్తులు చేసుకునేలా గ్రామీణ ప్రాంత మహిళలకు విశ్వకర్మ పథకం కింద ప్రోత్సాహకాలు, మహిళ చట్ట సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చింది బిజెపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు.

**నారీశక్తి గొప్పది: బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి** నారీశక్తి చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ వాళ్లను ఆదరించి అభిమానించి ముందుకు సాగేలా ప్రోత్సహించాలని, అందులో భాగంగానే మోడీ ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్య ఇస్తుందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి అన్నారు. మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాగానే మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక రుణాలు అందజేస్తుందన్నారు. రుణాలకు సంబంధించి వారి వ్యక్తిగత ఖాతాలోనే డబ్బులు వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి క్రమశిక్షణ కమిటి సభ్యురాలు పద్మజారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మిథున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

**ఇటిక్యాల, మార్చి 06 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఉన్న 255 గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను 3వ తేదీ రాత్రి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులను బదిలీలు చేస్తూ జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శులను జిల్లాలోని పక్క మండలాలు కాకుండా దూరంగా ఉన్న మండలాలకు బదిలీలు చేస్తూ ఆదేశాలురాగా ఇందులో ముగ్గురు మాత్రమే అదే మండలంలోని గ్రామాలను మార్చారు. అయితే ఒక్కసారిగా కార్యదర్శులను జిల్లాలు పరిధిలోని ఆయా మండలాలకు బదిలీలు చేయడంతో గందరగోళానికి దారి తీయగా మంగళవారం ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శులు జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయానికి చేరుకొని చార్జి డిపిఓ వెంకటరెడ్డితో వాగ్వాదానికి దిగారు. బదిలీలకు ముందు తమతో ఆప్షన్ ఎందుకు తీసుకోలేదని వారు డిపిఓను ప్రశ్నించారు. పక్క జిల్లానారాయణపేట జిల్లాలో ముందుగానే కార్యదర్శిలతో వారి ఆప్షన్ తీసుకున్నారని డిపిఓ దృష్టికి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శిలు తీసుకొచ్చారు. అయితే బదిలీలు అయిన వారిలో మహిళలు, గర్భిణీలు, చంటి పిల్లలు ఉన్న మహిళలకు, అలాగే వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ ఉన్నవారు, వికలాంగులకు బదిలీలు జరిగినట్లు ఉంటే వారికి న్యాయం చేస్తామని డిపిఓ కార్యదర్శిలకు వివరించారు. కార్యదర్శులందరూ పనిచేసే చోట నుండి కేటాయించిన మండలాలలో విధుల్లో చేరాలని డిపిఓ ఆదేశించగా రిలీవ్ కాకముందే మార్పులు చేయాలంటూ పట్టు పట్టడంతో చేసేదేవీ లేక డిపిఓ వెంకటరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్‌ను కలిసి సమస్యలను వివరించారు. ముందుగా రిలీవ్ అయ్యి కేటాయించిన స్థానంలో విధుల్లో చేరాలని వాస్తవంగా ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్యదర్శులు ఉంటే విచారించి అలాంటి కార్యదర్శులకు న్యాయం చేస్తామని కలెక్టర్ కార్యదర్శులకు హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఇటిక్యాల మండలంలో పని చేస్తున్న కార్యదర్శులు 29 మందిలో 25 మంది రిలీవ్ అయ్యారని అలాగే బదిలీపై మండలానికి వస్తున్న 29 మంది పంచాయతీ కార్యదర్శులలో 23 మంది పంచాయతీ కార్యదర్శులు జాయిన్ అయ్యారని ఎంపిఓ భాస్కర్ యాదవ్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సులోనే తుదిశ్వాస విడిచిన వ్యక్తి


ఆర్టీసి బస్సులో మృతి చెందిన రామకృష్ణ

**బిజినేపల్లి, మార్చి 06 ప్రభాతవార్త:** అనారోగ్యంగా ఉన్న కొడుకు రామకృష్ణ (40)ను తల్లి అనసూయమ్మ ఆర్టీసి బస్సులో తీసుకువస్తుండగా బుధవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి తల్లి అనసూయమ్మ తెలిపిన వివరాల మేరకు మృతుడు మహబూబ్‌నగర్ పట్టణంలో వైన్స్ షాపులో పనిచేస్తూ బిజినేపల్లి నుంచి వెళ్ళి వచ్చేవాడని తెలి పింది. నాలుగైదు రోజులుగా మహబూబ్‌నగర్ నుంచి ఇంటికి రాకపోవడంతో తల్లి మహబూబ్‌నగర్ పట్టణంలో అనారోగ్యంతో ఉన్న తన కొడుకును తీసుకొని బిజినపల్లికి బయలుదేరింది. ఆర్టీసి బస్సులో బిజినేపల్లికి బస్టాండ్ రాగానే పడుకొని ఉన్న ఎంత లేపిన లేకపోవడంతో ఆర్టీసి బస్సులోనే ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిది వనపర్తి కాగా జీవనోపాధి కోసం ఐదు నెలలుగా బిజినేపల్లిలో ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

●మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**పెద్దమందడి, మార్చి 6, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద మందడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ కమిటీలు వేయాలని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పొరపాట్లను మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు బిజెపి తో పొత్తు అని, బిజెపి వాళ్లు కాంగ్రెస్ పాటితో పొత్తు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రఘుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కుమార్ యాదవ్, నాగేంద్రం యాదవ్, శశి వర్ధన్ రెడ్డి, సతశిలా రెడ్డి, చైనా పతి, పుల్లన్న యాదవ్, భీమ్ రెడ్డి, జానకిరాములు, కొన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి, సింగ్ రెడ్డి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని బీఆర్ఎస్ నాయకుల ధర్నా


ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కల్వకుర్తి, మార్చి 06ప్రభాతవార్త:** లే అవుట్ల క్రమబద్ధీకరణ, ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ నాయకులు హాజరై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు గతంలో చెప్పినట్లుగా ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్న వ్యాఖ్యలకు విరుద్ధంగా ఇప్పుడు చేస్తున్న ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుట్టరాంరెడ్డి, శ్రీశైలం, సూర్యప్రకాష్‌రావు, నూనె శ్రీనివాస్, విజయ్‌గౌడ్, బన్నెశ్రీనివాస్, నిరంజన్, ఖలీల్, సుభాష్, మధు, వెంకటయ్య, అర్జున్‌రావు, పత్యానాయక్, బోజిరెడ్డి, సైదులు, ఖలీల్, శ్రీశైలం, జంగయ్య, చెన్నకేశవులు, దారమోని గణేష్, వట్టెపు కిశోర్ ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**రేవల్లి మార్చి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంఈఓ గా మేఘన, ప్రధానోపాధ్యాయులుగా ఝాన్సీ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, ఉపాధ్యాయ బృందం కృష్ణ, పారిజాత, రజిని, బాబు, సునీత, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## రాయిచేడులో 193 పశువులకు టీకాలు

**ఉప్పునుంతల, మార్చి 06 ప్రభాతవార్త:** మండలంలోని రాయిచేడు గ్రామంలో బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో 193 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డా. నరేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధకశాఖ వారి ఆదేశాల మేరకు, మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం విజయవంతంగా మండలంలో కొనసాగుతున్నట్లు పశువైద్యాధికారి పేర్కొన్నారు. ఈనెల 1 నుంచి మండలంలో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. శిబిరాల వద్దకు పాడి రైతులు సకాలంలో వచ్చి పశువులకు టీకాలు వేయించుకుని వెళ్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరేందర్ తెలిపారు. ఈ శిబిరాలకు సిబ్బంది బాలకోటి, కమల, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

**నేడు కంసానిపల్లిలో :** మండల పశువైద్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నేడు గురువారం మండలంలోని కంసానిపల్లి, కంసానిపల్లి తండాలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరేందర్ తెలిపారు. ఈ శిబిరాల వద్దకు పాడి రైతులు సకాలంలో వచ్చి పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**శ్రీరంగాపురం మండలం, మార్చి6, ప్రభాతవార్త:** మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి మూడవ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. అంగన్వాడి పరిధిలోని లబ్దిదారులు అంగన్వాడీ టీచర్లను సన్మానించడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్లు లబ్దిదారులను సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ మంజుల కైసర్ బేగంశాంతాబాయి కవిత, రాధా, ఆయాలు లచ్చ మ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కే.గిరిజాదేవి నియామకం

**పెద్దమందడి, మార్చి 6, ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన గిరిజదేవి ఐఎన్‌టియుసి వనపర్తి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నియామక పత్రం అందజేశారు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో చురుకైన మహిళా కార్యకర్తగా పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని అనేక మహిళా సమస్యలపై పోరాటం చేసిన నాటి అనుభవం జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేసిన సమయంలో ప్రతి నిత్యం ప్రజలతో కలుపుగోలుగా ఉన్న నేను ఐయన్‌టియుసి మహిళా విభాగం జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని గిరిజదేవి అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అనేక మంది మహిళాకార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం కోసంఅనేక పాట్లు పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, అలా మీరు పనిచేస్తున్న ప్రాంతంలో ఏదైనా సమస్య తలెత్తితే ఐయన్ టియుసి మహిళా విభాగం దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## పాలమూరు..బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలనలో దక్షిణ మొత్తం వివక్షకు గురైందని చెప్పారు. ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాలు గెలిపించి సీఎంకు గిఫ్ట్‌గా అందిద్దామన్నారు.

- మక్తల్‌ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమ, కృషి వల్లే నేడు ఉమ్మడి పాలమూ రులో 14అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందామని చెప్పారు. గత పాలనచూశామని, ముఖ్యమంత్రిని కలవడానికే ఐదారు నెలలు పట్టేదని, కాని తొలి సారి ఎమ్మెల్యే అయినా తానే ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డిని 7సార్లు తన నియోజకవర్గ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. జీవో నెంబర్ 69నుజీవో 14 నెంబర్‌గామార్పు చేసి ఊట్కూర్ మండలానికి నీళ్లు అందించేందుకు నారాయ ణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారాఇటీవలే శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. చెప్పినట్లుగానే 6 గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని, ఇప్పటికే 4గ్యారంటీలను అమలు చేశామన్నారు. చల్లా వంశీచంద్‌రెడ్డిని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇద్దామన్నారు.
- ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ వలసలు, ఆత్మహత్యల జిల్లాగా ఉన్న పాలమూరులో ఆనాడు కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులు కడితే పదేండ్ల బీఆర్ఎస్ పా లనలో పాలమూరుపై సవతితల్లి ప్రేమను చూపిందన్నారు. తమ బతుకులు మారుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్ర జలకు నమ్మకం కలిగిందన్నారను. జాకీ పెట్టి లేపినా బీఆర్ ఎస్ లేవదన్నారు. బీజేపీ అక్కడక్కడ ఎగురుతుందని ప్రజ లు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ము చ్చటగా మూడే నెలలుఅయిందని, కానీ అప్పుడేబీఆర్ఎస్ నాయకులు, ఎవరు కాంగ్రెస్‌పార్టీ పునాదులను కదపలేరన్నారు. నాగర్‌కర్నూల్‌లో ఓ పార్టీ అభ్యర్థిని అరువు తెచ్చుకుంటే మరోపార్టీకి అభ్యర్థులే లేరని అటువంటి పార్టీలు ఏం చేస్తాయని ప్రశ్నించారు. పార్లమెంట్ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డిన గెలిపించి రేవంత్‌రెడ్డికి మరిత బలం చేకూర్చాలని కోరారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడు తూ బీజేపీ మతతత్వ పార్టీ అని ప్రజలు అప్రమత్తంగాఉండాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, ఎమ్మెల్యేపర్ణికారెడ్డి, రాజేశ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, సిరాజ్‌ఖాద్రి మాట్లాడారు.